

విశాలాంధ్ర శ్రీకాకుళం

శుక్రవారం 12, ఏప్రిల్ 2024

పేజి నెం. 11

జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శిగా మజ్జి

విశాలాంధ్ర-మందస: జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కార్యదర్శిగా పలాస నియోజకవర్గం జనసేన నాయకులు మజ్జి భాస్కరరావును జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ నియమించినట్లు ఒక ప్రకటనలో భాస్కరరావు తెలిపారు. తన నియామకం పట్ల పిఏసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నాకు ఇచ్చిన బాధ్యతలను నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

జ్యోతీరావ్ పూలే జీవితం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-అరసవల్లి: అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే జీవితం స్ఫూర్తిదాయకమని అంబేద్కర్స్ ఇండియా మిషన్ రాష్ట్ర సైనిక్ కన్వీనర్ తైక్వాండో శ్రీను అన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే 197వ జయంతి ఉత్సవాలను ఏఐమ్ శ్రీకాకుళం జిల్లా శాఖ ఆద్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయం రోడ్డులో ఉన్న జ్యోతిరావ్ పూలే పార్క్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శ్రీను ఏఐమ్ నాయకులు, సైనికులు, దళిత బహుజన జెఏసి నాయకులతో కలిసి మహాత్మ జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ దేశంలో అణగారిన సామాజిక వర్గాలు ఉన్నత స్థానాలకు వచ్చారంటే జ్యోతిరావ్ పూలె సాధించిన పోరాట ఫలితమే అన్నారు. తద్వారా దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు ఆత్మగౌరవంగా తలెత్తుకొని తిరిగేలా ఆత్మస్థైర్యాన్ని తీసుకువచ్చారని చెప్పారు. దేశం కోసం మహాత్మా జ్యోతిరావ్ పూలే, డా. బి.ఆర్.అంబేద్కర్, రాజారామ్మోహన్ రాయ్ వంటి సామాజిక సంఘ సంస్కర్తలు ఎంతో శ్రమించారని, వారి పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ,దళిత బహుజన జెఏసి జిల్లా నాయకులు డా.కంఠ వేణు,యజ్జల గురుమూర్తి, పాటల తూట ఉదయ్ భాస్కర్ లతో పాటు ఏఐమ్ నాయకులు సుంకు రమణ, నేతల అప్పారావు,పురుషోత్తం రాంబాబు, పెయ్యల చంటి, పంకు మురళీ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: సామాన్యుడిగా మొదలై సామాజిక ఉద్యమ కెరటంగా ఎదిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం అందరికీ ఆదర్శనీయమని టెక్కలి జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా టెక్కలి జనసేనపార్టీ కార్యాలయంలో పూలే విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ స్వతంత్ర భారతాన గాంధీజీ మహాత్మా అయితే, స్వతంత్ర భారతానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జనసేన నియోజకవర్గ నాయకులు గవరయ్య, కుమారస్వామి, గేదెల శ్రీను, హరి, గురయ్య, విశ్వనాధం, రాజేష్, సాయి, తేజ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌డిఏతోనే రాష్ట్రం అభివృద్ధి

ఆత్మీయ కలయికలో ఎన్‌డిఎ అభ్యర్థి ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం : ఉమ్మడి పార్టీలతో రాష్ట్రం అభివృద్ధి సాధ్యపడుతుందని (ఎన్‌డిఎ) ఎచ్చెర్ల అసెంబ్లీ బిజెపి అభ్యర్థి నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) తెలిపారు. గురువారం మండలంలో పాతర్లపల్లి, కొవ్వాడ మత్స్యలేశం, కోటపాలేం, అల్లివలస, జీరుపాలేం, కొచ్చెర్ల, రణస్థలం గ్రామ పంచాయతీల్లో వివిద వర్గాల ప్రజలు, ఉమ్మడి పార్టీలు నాయకులతో ఆత్మీయ కలయికతో పాటు ఆయా గ్రామాల్లో ఎన్ఈఆర్ ఎన్నికల ప్రసారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రజలుపై నిరంకుస పాలన సాగిస్తుందని కావున వైసీపి ప్రభుత్వానికి ఓటు రూపంలో ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని ప్రజలను కోరారు. వైసీపీ పాలనలో నియోజకవర్గం అభివృద్ధి జరగలేదని, నిరుద్యోగ సమస్యస మరింత పెరిగింది, గ్రామాల్లో ఎక్కడ కూడా రోడ్లు,కాలువలు, కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆయన ఆరో పించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లందరూ కమలం గుర్తుపై ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని ఎన్ఈఆర్ ఓటర్లను కోరారు. అలాగే విజయనగరం పార్లమెంట్‌కు కలిశెట్టి అప్పల

నాయుడుకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంల్లో ఉమ్మడిపార్టీ నాయకులు పిసిని జగన్నాధం నాయుడు, దుమ్ము అశోక్, చౌదరి బాబ్జి, పిన్నింటి భానోజీనాయుడు, డిజిఎం ఆనందరావు, అప్పడుదొర, లక్ష్మణరావు, రౌతు శ్రీను, లంక ప్రభాకరరావు, లంక శ్యామలరావు, కనకారావు, రమేష్ బస్వ గోవిందరెడ్డి, పోలీసు, విశ్వక్సేన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ ఆదిత్యలో ఘనంగా ఇంటర్నల్ ఫెస్ట్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : స్థానిక ఎనభై అడుగుల కూడలి వద్ద నున్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కాళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ విభాగం ఆద్వర్యంలోకంప్యూటర్ ఇంటర్నల్ ఫెస్ట్ (ఏసీఎస్ఐఐ) 2కె 24(ఆక్షి టూకె-ట్వంటీఫోర్) లో భాగంగా నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిధిగా జిఎమ్ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ విభాగాదిపతి ప్రొఫెసర్ డా.ఎ.వి.రమణ పాల్గొని జ్యోతి ప్రజల్వన చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇలాంటి ఫెస్ట్‌లు విద్యార్థులు నిర్వహించడం వలన వారిలో నాయకత్వ లక్షణాలు వస్తాయన్నారు. ప్రస్తుతం ఎంతో ప్రాముఖ్యత ఉన్న ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, రోబోటిక్స్, డేటా సైన్స్ వంటి వాటి పైన విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. ఇలాంటి ప్రాముఖ్యత ఉన్న కోర్సులు శ్రీకాకుళంలో కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఉండడం విద్యార్థులు అదృష్టం అన్నారు, కంప్యూటర్ సైన్స్ అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగమని, ప్రతిరోజూ కొత్త పురోగతులు, ఆవిష్కరణలు, ఆరోగ్య సంరక్షణ, ఫైనాన్స్, వినోదాల వరకు దాదాపు ప్రతి పరిశ్రమకు వెన్నెముక వంటిదని, విద్యార్థులంతా ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నతమైన స్థానంలో నిలవాలన్నారు. ఫెస్ట్ లో భాగంగా నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులను అందజేసి, కళాశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ఆసక్తిగా తిలకించారు. అనంతరం డైరెక్టర్ బిఎస్. చక్రవర్తి,ప్రిన్సిపాల్ శివ శంకర్ మాట్లాడుతూ, మన జీవితాలపై కంప్యూటర్ ప్రభావం సానుకూల రీతిలో ఉందని, ఈ రోజు సాంకేతిక పరిజ్ఞానం అత్యంత వేగంగా అభివృద్ధి చెందడానికి గల కారణం కంప్యూటర్ అన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త కొత్త విషయాలపై పరిశోధనలు చేయాలన్నారు, పోటీలలో పాల్గొనడం వలన విద్యార్థులలో బయాందోళనపోతూ, మెదడు చురుకుగా పనిచేస్తుందని, సృజనాత్మకతతో పాటు పోటీతత్వాన్ని విద్యార్థులలో అలవడుతుందన్నారు దీనివలన విద్యార్థులలో విషయ పరిజ్ఞానంపై ఇష్టం ఏర్పడుతుందన్నారు. కంప్యూటర్ యుగం ఇప్పటికే అనేక విధాలుగా మన దైనందిన జీవితంలోకి ప్రవేశించిందని, కొన్ని వేల ఉద్యోగాలు ఈరోజు పొందగలుగుతున్నమన్నారు. అనంతరం ముఖ్య అతిధిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కంప్యూటర్ విభాగాధిపతి ఎల్. ప్రసాదరావు, ఈ. రామ్‌కుమార్, ఎస్.హరిమానస, లలిత రెడ్డి,ఎస్. శ్రీనివాస రావు, కె.వేణు, ఎం నరేష్ కుమార్, ఎన్. పవన్‌కుమార్, రేణుక, గౌరి విద్యార్థినిలు పాల్గొన్నారు.

అసమర్థులకు ఓటేస్తే అంధకారమే : మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : రాజకీయ అనుభవం ఉందని చెప్పుకుంటున్న అసమర్ధ నాయకులకు ఓటేస్తే రాష్ట్రం అంధకారం అవుతోందని, అధికారం కోసం మోసపూరిత హామీలను గుప్పిస్తున్న చంద్రబాబు మాటలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం రాత్రి పల్లిసారధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ తండ్రి పేరు చెప్పుకొని 2సార్లు ఎం.పిగా గెలిచిన రామ్మోహనాయుడు జిల్లాకు ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. 60 ఏళ్ల పాలనలో గౌతు కుటుంబ సభ్యులు జలగల్లా ప్రజలను పట్టిపీడించారని విమర్శించారు. గౌతు కుటుంబీకులు 60 ఏళ్ల పాలన, 60 నెలల మంత్రి అప్పలరాజు పాలనలో ఉద్దానంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. జీఎస్టీ (గౌతు సర్వీసు టాక్స్) పేరుతో వ్యాపారులను పట్టి పీడించడంతో వ్యాపారాలు చేయడానికి వ్యాపారస్తులు భయ పడిపోయారని గుర్తు చేశారు. నేడు పలాసలో అన్ని రకాల పెద్దపెద్ద షాపింగ్ మాల్స్, వ్యాపారసంస్థలు రావడంతో ఉద్దానం యువతకు ఉపాధి లభించిందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99శాతం పూర్తి చేసిన అభివృద్ధి సంక్షేమంతో ప్రజారంజక పాలన సాగించిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని రానున్న ఎన్నికల్లో మళ్లీ గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉప్పరపల్లి నీలవేణి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధుకేశవరావు, లండ రామలింగం, మద్దు పరమేశ్వరి, డొంక సరిత, బత్తిని సృజన లక్ష్మీనారాయణ, కుసుమ, హేమంత్, పిట్ట గీతారాణి, కె.మల్లేశ్వరరావు, ఇరోతు హేమంత్, డొంక విద్యాసాగర్, అమర దుర్యోదనరావు, దున్న రమేష్ లు పాల్గొన్నారు.

బీఎస్పీ ఎంపీ అభ్యర్థిగా నాయుడు రాజశేఖర్

విశాలాంధ్ర-జలుమూరు: బిఎస్‌పి శ్రీకాకుళం పార్లమెంట్ లోక్సభ అభ్యర్థి గా జాతీయ అధ్యక్షులు మాయావతి న్యూఢిల్లీ నుండి ఖరారు చేయడం జరిగిందని, యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్ నాయుడు గారి రాజశేఖర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనను పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ నేను గతంలో 2014లో మొట్టమొదటిగా ఆమ్ ఆద్మీ పార్టీలో రాజకీయ ప్రవేశం చేసి చివరి నిమిషంలో ఎంపీ టిక్కెట్టు ఇవ్వకపోవడం నిరాశ కలిగి ఇండిపెండెంట్గా నామినేషన్ వేయడం జరిగిందన్నారు. తదుపరి 2017లో ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ శాసనమండలి ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి మంచి ఓటింగ్ షేర్ తో పట్టభద్రులు మన్ననలు పొందానన్నారు. తదుపరి 2019లో బిజెపి టికెట్ ప్రయత్నం చేసి బిజెపి రెబల్‌గా శ్రీకాకుళం ఎంపీగా పోటీ చేసి 6వేలకు పై చిలుక ఓట్లు సాధించానన్నారు. 2022లో భారత రాష్ట్రపతి అభ్యర్థిగా, ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా, న్యూఢిల్లీలో నామినేషన్ వేశానన్నారు. మరల ఉత్తరాంధ్ర పట్టభద్రుల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా 2023 లో పోటీ చేసిన అనుభవం ఉందని గత పదేళ్లుగా యునైటెడ్ నేషన్స్ ఎగైనెస్ట్ కరప్షన్ నేషనల్ అంబాసిడర్‌గా అవినీతిపై పోరాటం కొనసాగిస్తున్నా నన్నారు. అన్నా హజారే నేషనల్ కోర్ కమిటీ మెంబర్గా కూడాఐదేళ్లు పనిచేయడం జరిగింది. ప్రస్తుతం శ్రీముఖలింగేశ్వర ఆలయ ప్రధాన అర్చకులుగా కూడా కొనసాగుతున్నానన్నారు. సామాజిక స్పృహ గల నన్ను శ్రీకాకుళం జిల్లా వాసులు మంచి మనసుతో ఆదరిస్తారని నన్ను గెలిపిస్తే జిల్లా అభివృద్ధికి అవినీతి పై పోరాటం చేసి నిరంతర కృషి చేస్తానన్నారు. ఎన్నో ఏళుగా జిల్లాలో రెండు కుటుంబాల వల్లే రాజ్యమేలు తున్నారు. నాకు ఎంపీగా ప్రజలు గెలిపిస్తే ఐదేళ్లలో జిల్లా లోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా ఆశయంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి

- రాష్ట్రాన్ని సారా కంపెనీ గా తయారు చేస్తున్నారు
- ఎంపి అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మళ్లీ చంద్రబాబే ముఖ్యమంత్రి అని ఎంపి అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సంతబొమ్మాళి లో గురువారము ఆయన మాట్లాడుతూ, సారా నిషేధమని చెప్పి, రాష్ట్రాన్ని సారా కంపెనీ గా తయారు చేస్తున్నారని విమర్శించారు. సంతబొమ్మాళి పంచాయితి నీ కింజరాపు ఎర్రన్నాయుడు, అచ్చెన్నాయుడు, రాంమోహన్ నాయుడు ల అధ్వర్యంలో అభివృద్ధి చెందింది అని, ఈ విషయం రుజువు చేసుకొనేందుకు వైకాపా నాయకులు డేట్, టైం ఇస్తే అక్కడ రుజువు చేస్తామని ఆయన సవాల్ విసిరారు. అలాగే రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తూఫాను లో, ఫ్యాన్ రెక్కలు ఎగిరి పోతాయని అన్నారు.సంతబొమ్మాళి పలేశ్వర ఆలయము నంది విషయంలో అక్రమ కేసుల్లో కొంతమందిని ఇరికించారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్ధి కింజరాపు అచ్చెన్నాయుడు కు ఒక ఓటు, తనకు ఒక ఓటు సైకిల్ గుర్తుపై వేసి అత్యదిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డీ అప్పన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్ ఎల్ నాయుడు, కుచెట్టి కాంతారావు, సూరాడ ధనరాజ్, చిదాపాన ధర్మార్జున రెడ్డి, బాడాన రామనమ్మ, వంగ అసిరినాయుడు, ఎన్ని నాగేశ్వరరావు, టంకాల రామారావు, ఎన్ని గౌరి నాయుడు, సూరాడ రాయుడు, పరపటి రాజశేఖర్, సవ్వాన ప్రసాదరావు, దుపాన కృష్ణారావు, చింతాడ భీమారావు, కుచెట్టి భాను ప్రకాష్, చల్ల జగ్గారావు, అల్లు రమేష్, బెండి అరుణ్ కుమార్, బుచ్చ మురళి, కార్రాయి అప్పన్నతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్

ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్ర భవిష్యత్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అశోక్ సతీమణి నీలోత్పల తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండలంలోని బైరిపురం గ్రామంలో టిడిపి విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కలిగించారు. ప్రస్తుతం అరాచక పాలన నడుస్తుందని సంక్షేమ పాలన కావాలంటే చంద్రబాబుకు ఓటేయాలని పిలుపు నిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యేగా బెందాలం అశోక్, పార్లమెంట్ అభ్యర్థిగా కింజరాపు రామ్మోహన్ నాయుడు మరోమారు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.2.30 లక్షలు స్వాధీనం చేసుకున్న ఫ్లయింగ్ స్క్వాడ్

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక సంతతోట జంక్షన్‌లో బుధవారం రాత్రి ఎన్నికల్లో భాగంగా చేస్తున్న సోదాల్లో సుమారు రూ.2.30 లక్షలు ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్-2 ఇంఛార్జ్ టి.వి.వి.ఎం. రాజు బృందం స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలో ఆదివారపుపేటకు చెందిన మెట్టు సంతోష్‌కుమార్ ఎటువంటి ఆధారాలు లేకుండా నగదు రూ.2.30 లక్షలు తీసుకువెళ్లటంతో స్వాధీనం చేసుకొని, సీజ్ చేశామని ఇంఛార్జ్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక జామియా మసీదులో గురువారం ఉదయం రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ముస్లిం సోదరులు భక్తి భావంతో నమాజ్ చేశారు. ఈ సంధర్భంగా ఇమామ్ మాట్లాడుతూ పేదవాని ఆకలి తెలుసుకునేందుకు నెల రోజుల పాటు ఉపవాసాలతో దీక్ష చేయటం రంజాన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, షేక్ బాబ్జీ, షేక్ మదీనా, మహమ్మద్ ఆరిజ్, కుత్బుద్దీన్, మహమ్మద్

సబ్ రిజిస్ట్రారుపై ఉల్లంఘన కేసు

విశాలాంధ్ర-పలాస: ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించిన కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రారు తవిటయ్యపై కేసు నమోదైంది. ఆయన గత నెల మార్చి 26 మంత్రి సీదిరి అప్పలరాజును కలిసినట్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది. తాజాగా ఈ విషయం వెలుగులోకి రావడంతో చర్చనీయాంశమైంది. సబ్ రిజిస్ట్రారు మంత్రి ఇంటికి వెళ్లిన సమయంలో వజ్రపుకొత్తూరు, మందస మండలానికి చెందిన పలువురు యువకులు వైకాపాలో చేరారు. దీనిపై తవిటయ్య నుంచి వివరణ తీసుకున్న అధికారులు నివేదికన్ల జిల్లా యంత్రాంగానికి పంపించారు. వారి ఆదేశాల మేరకు బుధవారం ఆయనపై కాశీబుగ్గ పోలీసులకు పురపాలక సంఘం కమిషనర్ నాగేంద్రకుమార్ ఫిర్యాదు చేయగా ఆ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ పారినాయుడు తెలిపారు.

నిరుపేద రోగికి రక్తదానం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం ఇసకలపాలెం గ్రామానికిచెందిన కోడ సత్యం అనే వ్యక్తి ప్రమాదానికి గురై ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం చేరారు. అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో రోగి బంధువులు స్థానిక హృదయం ఫౌండేషన్‌ను సంప్రదించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు సభ్యులతో సంప్రదించి 5 యూనిట్ల రక్తాన్ని రోగికి ఇప్పించారు. దూగాన రవి, సాలిన మల్లేశ్వరరావు, గండుపల్లి మోహనావు, బుద్దాది సురేష్ రక్తాన్ని దానం చేశారు.

165 మంది వాలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి టౌన్ పరిధిలో ఉన్న ఐదు సచివాలయలో పనిచేస్తున్న 165 మంది వాలంటరీలు గురువారం టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అధ్వర్యంలో స్వచ్ఛందంగా రాజీనామాలు చేశారు.

ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలి : డీఎస్పీ మోహన్‌రావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: దేశవ్యాప్తంగా సార్వత్రికి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రైల్వే స్టేషన్లో తనిఖీలు ముమ్మరం చేయాలని రైల్వే జీఆర్పి డిఎస్పి బి. మోహన్ రావు పోలీసులకు సూచించారు. తనిఖీలో భాగంగా బుధవారం శ్రీకాకుళం రోడ్డు (ఆమదాలవలస) జి.ఆర్.పి. పోలీసస్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ శ్రీ రాహుల్ దేవ్ సింగ్ ఆదేశాల మేరకు రైళ్ల లో తనిఖీలు ముమ్మరం చేయలని సూచించారు. రైల్లో అక్రమంగా గంజా, మద్యము,డబ్బు బంగారము, వెండి,ఏ ఇతర వస్తువులైన తరలించినట్లయితే వెంటనే వాటిని పరిశీలించి వాళ్లపై తగు చర్యలు తీసుకొని స్వాధీనపరుచుకుని సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్లో ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని ఎటువంటి అక్రమ రవాణాకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విశాఖ లైన్స్ సిఐ వెంకట్రావు పలాస జి ఆర్ పి ఎస్ సరిఫ్, మాధుసూదన రావు శ్రీకాకుళం రోడ్ జీఆర్పి సిబ్బంది పాల్గొన్నారు.

జై భారత్ జాతీయ పార్టీతోనే అన్నివర్గాల ప్రజలకు న్యాయం

టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు

విశాలాంధ్ర-నందిగాం: జై భారత్ నేషనల్ పార్టీతోనే ఈ రాష్ట్రంలో గల అన్ని వర్గాల ప్రజలకు న్యాయము జరుగుతుందని టెక్కలి నియోజకవర్గం జై భారత్ జాతీయ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వర రావు అన్నారు. గురువారం నందిగామలో విలేకరులతో మాట్లాడుతూ ఈ పార్టీ స్థాపించిన వ్యవస్థాపకులు గౌరవ అధ్యక్షులు సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ అన్ని వర్గాల ప్రజలకు ఒక మంచి పరిపాలన అందించే సమర్థుడని ఆయన అన్నారు. మా పార్టీ అధికారంలోకి వస్తే జేడీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయపరమైన, చట్టపరమైన, అన్ని సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు, విద్య, ఉద్యోగం, వైద్యం, రహదారులు, విద్యుత్ వంటే అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అన్ని పార్టీలతో పాటు జై భారత్ జాతీయ పార్టీకి సంబంధించి అభ్యర్థులను ప్రకటించడం జరిగింది, అందులో మొదటి విడతగా, మొదటి జాబితాలో తన పేరు బైపిల్ పరమేశ్వరరావు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని ఆయన అన్నారు. తాను జరుపుతున్న ప్రచారంలో సామాన్య ఓటర్లు నన్ను ప్రజలందరూ ఆదరిస్తున్నారని టార్చ్ లైట్ ఎన్నికలు గుర్తుపై ప్రజలందరూ తమ అతి విలువైన ఓటు ముద్రను వేసి గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారు.

తెదేపా ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు భీమారావు, అప్పన్న

విశాలాంధ్ర-సంతబొమ్మాళి... తెలుగుదేశం ప్రభుత్వంతోనే ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. మేఘవరం పంచాయతీ సూరాడవానిపేట లో గురువారము సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గతంలో ఎంపీ ఎమ్మెల్యే కింజరాపు అచ్చన్నాయుడు, కింజరాపు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో టెక్కలి నియోజవర్గం దశదిశల అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వజ్జ ప్రభాకర్ రావు, సూరాడ ధనరాజు, సూరాడ భీమారావు, పరపటి రాజ శేఖర్ , యంపల్ల జోగారావు, సూరాడ దానయ్య, సూరాడ రాయుడు, సవ్వాన ప్రసాదరావు, శ్రీరంగం రాజులు, యజ్ఞయ్య, చక్రవర్తి తోపాటు పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మందసలో తాగునీరు సమస్య

విశాలాంధ్ర-మందస: మందస మేజరు పంచాయతీలో మందస, మేఘమాల, చిన్నబరంపురం గ్రామాలున్నాయి. 14 వార్డులున్న మందసలో సుమారు 15 వేలకు పైగా జనాభాతో పాటు 6000 ఇళ్లు వరకు ఉంటాయని అంచనా. ఈ పంచాయతీలో ఏటా వేసవి కాలం తాగునీరు సమస్య ప్రజలకు పట్టి పీడిస్తుంది. ప్రజలకు తాగునీరు లభ్యం కాక ఆందోళన చెందుతున్నారు. తాగునీరు సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. గత రెండేళ్లు నుంచి పలు వీధుల్లో ఉన్న మినీ రక్షిత మంచినీటి పథకం కుళాయిలు పని చేయడం లేదు. పైపులైన్ మరమ్మతులకు గురైనా మరమ్మతులు చేపట్టడం లేదు. పూర్వపు గ్రామ రక్షిత మంచినీటి పథకం కుళాయిలు కూడా పని చేయడం లేదు. ఇటీవల సి.ఎం వై.ఎస్.జగన్ ప్రారంభించిన శుద్ధజలం మంచినీటి పథకం కుళాయిలు నుంచి కూడా చుక్కనీరు రావడం లేదు. ప్రతీ ఇంటి ముందు శుద్ధజలం కుళాయిలు ఉద్దాన రక్షిత మంచినీటి పథకానికి సంబంధించి ఏర్పాటు చేశారు. ఏర్పాటైన కుళాయిల్లో 95శాతం వరకు పని చేయడం లేదు. ఇంటింటి ఉద్దానం రక్షిత మంచినీటి పథకం అమర్చిన కుళాయిలు, వీధుల్లో ఉన్న మినీరక్షిత మంచినీటి కుళాయిలు, పూర్వపు గ్రామ రక్షిత మంచినీటి పథకం కుళాయిలు పూర్తిగా పని చేయకపోవడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల నుంచి పంచాయతీలో తాగునీరు సమస్యను ప్రజలు ఎదుర్కొంటున్నప్పటికీ సంబంధిత యంత్రాంగం పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికార యంత్రాంగం పూర్తిగా నిద్రావస్థలో ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు.

నాకు సహకరించి తోడుగా నిలవండి : మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మీ కష్టసుఖాల్లో, గ్రామాలను అభివృద్ధి పరచడంలో నేనెప్పుడూ మీ వెంటే ఉన్నానని, భవిష్యత్తులో సైతం ఉంటానని తెలియజేస్తూనే ఈ కష్ట సమయంలో మీరంతా నాకు సహకరించాలని జరగనున్న ఎన్నికల ప్రక్రియలో తనకి తోడుగా నిలవాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ కోరుతున్నారు. పాతపట్నం నియోజకవర్గ పరిధి మెలియాపుట్టి మండలంలో పెద్దపద్మాపురం, సుందరాడ, కోసమాల, వసుంధర, మర్రిపాడు సి, వెంకటాపురం, చాపర, పెద్దలక్ష్మీపురం, గొప్పిలి, గోకర్ణాపురం, సంతలక్ష్మీపురం, ముక్తాపురం, భరణికోట, మర్రిపాడు-కె తదితర గ్రామాలలో గురువారం నాడు సుడిగాలి పర్యటన చేసి తెదేపా నాయకులు, కలమట కుటుంబ అభిమానులను కలసి పార్టీలో తనకి, తన కార్యకర్తలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు ఆ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులున్నారు.

టార్చిలైటు గుర్తుపై ఓటు వేసి గెలిపించండి

ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వరరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : టార్చీలైటు గుర్తు పై ఓటు వేసి నన్ను గెలిపించండి అని ని జై భారత్ జాతీయ పార్టీ టెక్కలి నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి బైపల్లి పరమేశ్వరరావు కోరారు. గురువారము సంతబొమ్మాళి, వద్దితాంధ్ర, దండుగోపాలపురం, కొత్తూరు గ్రామములలో ఎఎన్నికలు ప్రచారము నిర్వహించారు. మా నాయకుడు పేదల, నిరుద్యోగులు, రైతులు, ఉద్యోగులు అన్నీ వర్గాలకు చెందిన సామాజిక ప్రజలకు వివిధ రకాలు పథకాలు అమలు చేస్తారని అన్నారు. అభ్యర్థి పరమేశ్వర రావు తో జై భారత్ నేషనల్ పార్టీ యువకులు, అభిమానుల, ప్రజలు ఉన్నారు. ఇంటింటికీ జై భారత్ పార్టీ పాంప్లేట్ లు పొంచి పెట్టారు.

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శిగా కూరకుల యాదవ్

విశాలాంధ్ర-టెక్కలి : శ్రీకాకుళం ఉమ్మడి జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి గా కూరకుల యాదవ్ కార్యదర్శి గా సాలసాన షణ్ముఖ రావుని నియమించిన సందర్భంగా జనసేనపార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జిల్లా ఉమ్మడి అధ్యక్షులు పిసిని చంద్ర మోహన్‌కు రాష్ట్ర నాయకులకు, శ్రీకాకుళం జిల్లా జనసేనపార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

నన్ను ఆదరించండి ..మరింత సేవచేస్తా..

ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎంజీఆర్

విశాలాంధ్ర-మెళియాపుట్టి: నిన్న ఆదరించడని మరింత సేవ చేసి చూపిస్తానని ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎంజీఆర్ అన్నారు. పాతపట్నం నియోజకవర్గం,మెళియాపుట్టి మండలంలో భావనాపురం, భావనాపురం కాలనీ, సంతోషపురం, తంగిని తదితర గ్రామాల్లో గురువారం నాడు ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల కూటమి అధికారంలోకి రావడం ఎంత అవసరమో తెలియజేశారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కూటమి అభ్యర్థి మామిడి గోవిందరావు, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి కింజరాపు రామ్మోహన్ నాయుడుని గెలిపించాలని కోరారు. ఈ పర్యటనలో ఆయనతోపాటు తెలుగుదేశం, జనసేన, బిజెపిపార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బూటకపు హామీలను ప్రజలు నమ్మరు

– సభాపతి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస: చట్టసభల్లోనే కాకుండా పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు ఇలా అన్ని రంగా ల్లోనూ అన్ని వర్గాల వారికి సమాన ప్రాధాన్య త కల్పించిన నాయకత్వం సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కిందని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావిస్తూ జన రంజక పాలన సాగిస్తు న్న వైసీపీకే, తిరిగి ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం పట్టం కట్టటానికి ఎదురుచూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి స్థానిక వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం అన్నారు. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని మెట్టక్కివలస వార్డులలో ప్రతి గడపకు వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గడప తడుతున్నానని ప్రజలు మనసు ఎరిగినవాడిన వాడిగా చెప్తున్నానని రానున్న ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి జగన్ మోహన్ రెడ్డికి ఓటు వేసి రుణం తీర్చుకోవడానికి అఖి లాంధ్ర ప్రజానీకం సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, వాలం టీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి ఎవ్వరూ ఎక్కడికి తిరగకుండా నేరుగా ఇంటి వద్దకే సంక్షేమపథ కాలను అందించిన ఘనత ముఖ్య మంత్రి కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.3000 వేల రూపాయలు అత్యధిక పింఛ ను అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమే నని ఏ రాష్ట్రాలు కూడా లేవన్నారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్ కుమార్ బొడ్డేపల్లి అజంతా కుమారి అత్తులూరి రవికాంత్ విజయ్ మరాఠీ వెంకటేష్ అల్లం శెట్టి ఉమామహేశ్వర టౌన్ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు మామిడి రమేష్ దుంపల శ్యామలరావు బొడ్డేపల్లి రమణ మూర్తి సంపత్ రావు రామారావు పొన్నాడ చిన్నారావు సాదు చిరంజీవి తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రెండవ గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: భారతదేశంలోని స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ విశాఖపట్నంలో తన కిరాణా ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా తమ కార్యకలాపాలను విస్తరించిందని హెరిటేజ్ ఫుడ్స్ సీఈఓ శ్రీదీప్ కేశవన్, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్, ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ హెడ్, వైస్ ప్రెసిడెంట్ హరి కుమార్ తెలిపారు. స్థానిక వినియోగదారులకు మరుసటి రోజు కిరాణా డెలివరీలను అందిస్తోందన్నారు. ఫ్లిప్‌కార్ట్ తమ స్థానిక వినియోగదారుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ఫ్రీడమ్ హెరిటేజ్ వంటి ప్రముఖ ప్రాంతీయ బ్రాండ్ల క్యూరేటెడ్ శ్రేణిని అందిస్తుందని, అలాగే డైరీ, గుడ్లు, చాక్లెట్లు, స్టేపుల్స్, క్లీనింగ్ ఎయిడ్స్ మరిన్ని వంటి వర్గాల నుండి 6,000 కంటే ఎక్కువ ఉత్పత్తులను అంది స్తుందన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ గమ్యస్థానాలలో విశాఖపట్నం ఒకటనీ ఆన్లైన్ కిరాణా సామాగ్రి కోసం ప్రధాన మార్కెట్ గా వెలుగొందుతుందన్నారు. ఇది విజయవాడ తర్వాత రాష్ట్రంలో రెండవ గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రం అని చెప్పారు. ఈ కొత్త ఫుల్ ఫిల్మెంట్మె సెంటర్ దాదాపు 77,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, శ్రీకాకుళం విజయనగరంతో పాటు విశాఖపట్నంలో రోజుకు 8,000 ఆర్డర్లను ఇది ప్రాసెస్ చేయగలదని చెప్పారు. ఈ ప్రాంతంలోని అనేక చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈ, స్థానిక రైతుల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఇది దాదాపు 1,000 ప్రత్యక్ష పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించనుందనీ తెలిపారు.

ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించండి

వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: మీచల్లని చేతులతో ఆశీర్వదించి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ నియోజ కవర్గం ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. సంత బొమ్మాళి మండలం కొల్లిపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారం గురువారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీగా పేరాడ తిలక్ ను అత్యధిక గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేసి, వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయండి, మమ్మల్ని గెలిపించాలని కోరారు. తమ గ్రామానికి వచ్చిన తమ ఆత్మీయ నేతకు గ్రామ ప్రజలు జేజేలు పలికారు. ప్రతిపక్షాలు చెప్పే మోసపూరిత హామీలను నమ్మవద్దని అన్నారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాల వసంత రెడ్డి , ఎంపీపీ మేరుగ రాజేశ్వరి, పిఎసిఎస్ చైర్మన్ కెళ్ళి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ గొరుసు. ఉషారాణి సవరయ్య, స్థానిక ఎంపీటీసీ బొంగు కొండయ్య శ్రీలత, మండల పార్టీ అధ్యక్షులు కోత. సతీష్, వైయస్సార్ సిపి నాయకులు,టి. రమణారెడ్డి, ఎం.అప్పారావు, నక్క భీమారావు, పి .రామకృష్ణ, ఎం. నాగభూషణరావు, పి. శ్రీనివాసరెడ్డి, ఆర్. రామిరెడ్డి, జె. బాబురావు, బి. మోహన్ రెడ్డి , జె దశరథ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితునికి ఎస్జీఎఫ్ సభ్యుల ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కపాసు కుద్ధి గ్రామానికి చెందిన భాస్కరరావు గత కొంతకాలంగా చర్మ సంబంధిత కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం అధిక మొత్తంలో డబ్బు అవసరం ఉందని గ్రామ యువత ఎస్ జి ఎఫ్ దృష్టికి తీసుకు రావడంతో దాతల సహకారంతో ఎస్‌జిఎఫ్ సంస్థ తరుపున 10 వేల500 రూపాయలు,అలాగే ముత్యాలపేట యువత 7 వేల200 రూపాయలు మొత్తం 17 వేల700 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన సభ్యులకు,ఎస్ జి ఎఫ్ మహిళా విభాగం వారికి సంస్థ తరుపున ధన్యవాదములు తెలియజేశారు.

జనసేన ప్రధాన కార్యదర్శి గా లోల్ల రాజేష్

విశాలాంధ్ర-కవిటి: మండల కేంద్రమైన కవిటి గ్రామానికి చెందిన ఇచ్ఛాపురం నియోజకవర్గం జనసేన నాయకులు లోల్ల రాజేష్ కు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్య దర్శి గా నియమించినట్లు పార్టీ అధిష్టానం నుండి ఉత్తర్వులు అందినట్లు రాజేష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.జనసేన పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

తోలాపీలో టిడిపి గూటికి చేరేందుకు తూపులాట

విశాలాంధ్ర-పొందూరు: మండలంలో గత నెల రోజులుగా ప్రారంభమైన వైసిపి నుండి దేశం గూటికిచేరే కార్యక్రమాలతో రోజు రోజుకు వలసల వలయం ఎక్కువవు తున్నాయి. తాణేం, దల్లిపేట ప్రారంభమైన నాటినుండి ప్రతి పల్లె పల్లె గ్రామాలలో వైసీపీ కార్యకర్తలపై తెలుగుదేశం పార్టీ ప్రత్యేక డేగ కన్ను వేసి దేశం గూటికి చేర్చే కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. మండలంలో పెద్ద గ్రామలో ఒకటైన తోలాపి లో భారీఎత్తున వైసిపి విడి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు కూన రవికుమార్ చేతుల మీదుగా 150 కుటుంబాలకు చెందిన వైసీపీ కార్యకర్తలను దేశం పార్టీలో చేర్చుకుని కండువాలు మెడలో వేసి స్వాగతం పలికారు. ఇప్పటికీ బానాం, గార పేట, సింగూరు, లైదాం, పొందూరు ఒంటి గ్రామాల్లో వైసిపి కార్యకర్తలను దేశం గూటికి చేర్చారు. ప్రతి గ్రామంలో కొత్త తరానికి పార్టీలో చేర్పులు ఉంటాయని బహిరంగంగా చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా కార్యకర్తలంతా పని చేయాలని కూన రవికుమార్ ఈ సభలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా జనసేన ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నీతివంతమైన పాలనకు తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ సూరపు నాయుడు, ఎక్స్ ఎంపీటీసీ అప్పలనాయుడు, పొన్నాడ గంగాధర్, పొన్నాడ సత్యం మాస్టర్, పొన్నాడ అప్పన్న, వైస్ సర్పంచ్ పప్పల శ్రీనివాస్, మొదలవలస మల్లయ్య, పొన్నాడ నాగజ్యోతిల ఆధ్వర్యంలో భారీ ఎత్తున దేశం తీర్థం పుచ్చుకున్నారు.

మతోన్మాద ఫాసిజాన్ని ఓడించడమే కానూరికి అందించే నివాళి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మతోన్మాద ఫాసిజానికి బీజమేర్పిడిన తొలినాటి వైనాన్ని తన పాట మాట ఆటతో ఎండగట్టిన క్రాంతి దర్శి కానూరి వెంకటేశ్వరరావు ఆశయాలకు అనుగుణంగానే ఫాసిస్టు ఆరెస్సెస్ బీజేపీ మతోన్మాదాన్ని ఓడించడమే నిజమైన నివాళి అవుతుందని సి.పి.ఐ (యం.యల్) న్యూ డెమోక్రసీ శ్రీకాకుళం జిల్లా కమిటి కార్యదర్శి తాండ్ర ప్రకాష్ అన్నారు. విప్లవోద్యమ నిబద్ధుడు అరుణోదయ సాంస్కృతికోద్యమ సారథి కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి సందర్భంగా అరుణో దయ సాంస్కృతిక సమాఖ్య శ్రీకాకుళం జిల్లా కమిటీ గురువారం పెద్దపాడు తంగివానిపేటలో నిర్వహించిన ర్యాలీ, సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విప్లవ సాంస్కృతిక రంగంలో 70 ఏళ్ళకు పైగా నిర్విరామంగా కృషి సల్పి, తన 99వ ఏట 2015, ఏప్రిల్ 10తేదీన భౌతికంగా కాలం చేసిన నిబద్ధ విప్లవ కళాకారుడు, నేటి తరం తాతగా పిలుచుకునే కానూరి వెంకటేశ్వరరావు 1916లో కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కోడూరు గ్రామంలో జన్మించారనీ చిన్ననాటి నుంచీ పాట, పద్యం నటనల పట్ల ఆసక్తిని పెంచుకున్నారన్నారు. కళ కళకోసం కాదనీ, కళ ప్రజల కోసమని నమ్మడంతో పాటు జీవితాంతం దాన్నే ఆచరించి చూపాడని తాండ్ర అన్నారు. మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కాలంలో, ఆ తర్వాత వెల్లువలా ముందుకు వచ్చిన నక్సల్బరీ, శ్రీకాకుళ, గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాల్లో సాంస్కృతిక సైనికుడిగా నిలిచారన్నారు. తంబురాను ఆయుధంగా చేసుకుని అనేక బుర్రకథలతో పాలకుల మోసాలపై కానూరి నిప్పులు చెరిగారనీ భూమి కోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలోనే కానూరి వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 70వ దశకంలో ఉస్మానియా యూనివర్శిటీని తన కళారంగానికి కేంద్రం చేసుకుని కానూరి సాగించిన రచనలు, కళారూపాలు దోపిడీ పాలకులపై తూటాల్లా పేలాయనీ ఆనాటి విద్యార్థి నాయకులైన జంపాల ప్రసాద్ తదితరులతో కలిసి అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యకు కానూరి పునాదులేసారని తెలిపారు. క్రూర ఎమర్జెన్సీ ఫాసిస్టు పాలన నుండి ఇంద్రవెల్లి కాల్పుల దాకా పాలకుల చేసే ఏ దుర్మార్గాన్నీ, హత్యా కాండనూ వదలకుండా, వాటిపై అనేక పాటలూ, బుర్రకథలూ రాసి ప్రజానీకాన్ని చైతన్య పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గాసి గణేష్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు సవలా పురపు కృష్ణవేణి, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కన్వీనర్ సార జగన్, అరుణోదయ జిల్లా నాయకులు బాలు, ప్రగతిశీల దళిత వేదిక నాయకులు డి. అప్పారావు,దివ్వాల అప్పారావు,పోలాకి రాజు, ఇద్దమాని చిన్నా, సవలాపురపు అప్పలరాజు, ఎచేర్ల వీరస్వామి, సవలాపురపు మురళి, సవలాపురపు గన్నేరాజు, కురామన అప్పమ్మ, సిమ్మమ్మ బద్రమ్మ, మణెమ్మ, దివ్వాలా చంటి, దివ్వాలా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా యుద్ధ పందాలో పార్టీని నడిపిన పైల వాసుదేవరావు

సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: ప్రజా యుద్ధ పంథాలో కామ్రేడ్ పైల వాసుదేవరావు పార్టీ ని నడిపించారని సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. గురువారం మండలం రిట్టపాడులో కామ్రేడ్ పైలా 14వ వర్ధంతి సభను ఐఎఫ్ టి యు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి అధ్యక్షతన ఘనంగా జరిగింది. పైలా స్మారక స్తూపం వద్ద పైల సోదరుడు పైల రామారావు, పార్టీ సీనియర్ నాయకులు వంకల పాపయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం జరిగిన సభలో కామ్రేడ్ మాధవరావు మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో కామ్రేడ్ పైల వాసుదేవరావు కీలకమైన పాత్ర పోషించారన్నారు. శ్రీకాకుళం సాయధ గిరిజన రైతాంగ పోరాటం నడిపిన పైల భారత విముక్తికి బావ సారూప్యత కలిగిన విప్లవ సంస్థల ఐక్యం కావాలని ఆకాంక్షించారు. విప్లవకారుల ఐక్యత కోసం ఆయన కృషి చేశారు. అర్ధ వలస అర్ధ భూస్వామ్య దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయాలంటే గ్రామీణ, అడవి, ఆదివాసి ప్రాంతాలను కేంద్రం చేసుకొని పనిచేయాలని ఆయుధం తప్ప ఈ దేశానికి మరో మార్గం లేదని సాయుధ పోరాటమే దేశ విముక్తికి సరైన మార్గమని పైల వాసుదేవరావు నమ్మి 42 సంవత్సరాలు అదే బాటలో పయనించాడని గుర్తు చేశారు. పోరాట యోధుడు పైల అని, ఆయన జీవితం నుండి నేర్చుకో వాల్సింది చాలా ఉందన్నారు. పట్టు దల అంకితభావం సర్వం త్యాగం చేయడం వాసుదేవరావు జీవితం నుండి మనం నేర్చుకోవా లని,నిర్బంధకాలములో ఆయన ఎన్నడు వెనకడుగు వేయలేదన్నారు. నేడు దేశంలో హిందూ మతోన్మాద ఫాసిజం ప్రమాదకరంగా మారిందని,మను సామ్రాజ్య%శీ% నిర్మించాలనుకుంటున్న బిజెపి దాని అనుకూల పార్టీలు ఇవాళ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమ ను అమ్ముతుంటే అమ్మినోడికే వత్తాసు పలుకుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ రెండు దేశానికి రాష్ట్రానికి ప్రమాదకరమన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు, పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినోద్, పి ఓ డబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బతకల.ఈశ్వరమ్మ, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా అధ్యక్షులు రామారావు, కార్యదర్శి సోమేశ్వరరావు, రాపాక చంద్రయ్య ,పైల అప్పారావు, కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

పోస్టల్ పొదుపు ఖాతాల్లో మాదిన ఫస్ట్

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పోస్టల్ సబ్ డివిజన్‌పరిధిలో కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం సబ్‌పోస్ట్‌మాస్టర్ మాదిన రాజేశ్వరరావు అత్యధికంగా 403 పొదుపు ఖాతాలను సేకరించి నెంబర్‌వన్‌గా నిలిచారు. 2023-24 సంవత్సరంలో రాజేశ్వరరావు ఈ ఘనత సాధించారు. పోస్టల్ సూపరింటెండెంట్ హరిబాబు, ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ఎస్‌బిఎం జయసింహ గురువారం జరిగిన కార్యక్రమంలో సోంపేట పోస్టాఫీసు వద్ద మాదినకు మెమెంటో అందజేసి సత్కరించారు. చౌకిపేటకు చెందిన దేవిప్రసాద్, జాడుపూడికి చెందిన భగవాన్ వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ విభాగంలో ఈదుపురం బ్రాంచ్‌కు చెందిన దూదమ్మ ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా మాదిన రాజేశ్వరరావును పలువురు అభినందించారు.

ఘనంగా దత్తాత్రేయ ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండ లం పలాసపురం గ్రామంలో నూత నంగా నిర్మించిన దత్తాత్రేయస్వామి వారి ఆలయ ప్రతిష్టతో పాటు స్వామి వారి నూతన విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాలు గురువారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామప్రజలు, భక్తులు కలిసి స్వామి వారి విగ్రహాలను ఊరేగిస్తూ గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తడక జోగారావు, జెడ్పీటీసీ తడక యశోద, ఆలయ కమిటీ అధ్యక్షుడు దుద్ది ధర్మారావు, శ్రీశయనసంఘ అధ్యక్షుడు దేవాడ దుర్యోధన, దుద్ది కృష్ణారావు, దుద్ది కోదండరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర-సోంపేట: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సోంపేట పట్టణం అయ్యప్పనగర్‌లో చిల్డ్రన్ పార్కు వద్ద ఆయన 197వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి సంక్షేమం, అభివృద్ధి కోసం సంఘ సంస్కర్తగా అనేక కార్యక్రమాలు చేపట్టిన మహానుభావుడని పూలేను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీన ఢిల్లీరావు, తరణిరావు యాదవ్, బైరాగిరెడ్డి, పల్లి నాగేశ్వరరావు, బాలకృష్ణ, బీన దామోదరం తదితరులు పాల్గొన్నారు.

ఆరు రోజుల పాపకు ఎస్‌డిపి అందించిన ఐఐఐటి ఉద్యోగి

– యువత ఆలోచన విధానంలో మార్పులు రావాలి
– రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు

విశాలాంధ్ర-అరసవల్లి: ఆయనొక యోగా గురువు, అయితేనేమి మంచి మనసుకు, మంచి ఆలోచనలే వస్తాయి అనటంలో సందేహంలేదు. గురువారం అత్యవసర పరిస్థితులలో ఏ-వన్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న, పాలకొండకు చెందిన విజయలక్ష్మి అనే ఆరు రోజుల పాపకు, పదిహేను సంవత్సరాల నివేదిత అనే పాపకు ప్లేట్లెట్స్ తగ్గిపోవటంతో అత్యవసరంగా ఏ పాజిటివ్ ప్లేటిలెట్స్ అవసరం కాగా, శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ ప్రతినిధి నంది ఉమా శంకర్ ప్రేరణతో, ఎచ్చెర్ల రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో యోగ గురువుగా సేవలందిస్తున్న ధనుంజయ రావు ఎంతో మందిలో రక్త దానంపై అవగాహన కల్పిస్తుండటంతో తన తోటి ఉద్యోగి అయిన టి. వెంకటేష్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అమూల్యమైన తన రక్తపు చుక్కను అందించి ఆ ఆరు రోజుల పాపను, అలాగే మహమ్మద్ రఫీ అనే దాత రెడ్ క్రాస్ ప్రతినిధి జి. పవన్ కుమార్ ద్వారా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇద్దరి ప్రాణాలను కాపాడారు. విషయం తెలుసుకున్న రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు, యోగ గురువు ధనుంజయ రావును, రక్తాన్ని చిందించిన ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేష్ ను, మహమ్మద్ రఫీని అభినందించి మాట్లాడుతూ రక్త దాతలకోసం ఎంత చెప్పినా తక్కువేనని, చాలా మందికి రక్త దానంపై అపోహలు ఉన్నాయని, ఆరోగ్యంగా ఉన్నా రక్తమివ్వటానికి భయపడుతున్నారన్నారని, అపోహలు వీడి రక్త దానానికి అందరూ ముందుండాలని, రక్త దాతలు రక్తాన్ని చిందిస్తే కదా, ఆపదలో ఉండే వారికి రక్తం ఇవ్వగలుగుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ద్వారా సేవలందిస్తున్న నంది ఉమా శంకర్, జి. పవన్ కుమార్ లతో పాటు గ్రూప్ లో ఉండే ప్రతి ఒక్క సభ్యునికి పేరు పేరునా అభినందనలు తెలిపారు. రక్త దానంపై అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆరవ సెమిస్టరు చదువుతున్న విద్యార్థినిలు బి. శృతి, ఎం. గాయత్రి, యు.దీపిక, ఎస్. పావని, జి. ఉష, టి. ఈశ్వరి, వి. సునీత, కె. శిరీష, జి. సువర్ణ లను ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ బ్లడ్ బ్యాంకు మేనేజర్ కొంతం సునీల్, సామాజిక సేవకులు ఉర్లం. శివతేజ, మదర్స్ లవ్ ఫౌండేషన్ రౌతు సుప్రజ, రెడ్ క్రాస్ ప్రతినిధులు చిన్మయ రావు, అనంతపల్లి నర్సింగ రావు, బి. సతీష్, గుణాకర్, వెంకటేష్, కోమలి తదితరులు పాల్గొన్నారు.

బడుగుల సంక్షేమం టిడిపితోనే సాధ్యం

ఎమ్మెల్యే అభ్యర్థి రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: గొడుగు బలహీన వర్గాల సంక్షేమం తెలుగు దేశం పార్టీతోనే సాధ్యపడుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్ అన్నారు. బుధవారం వంజంగి, వంజంగి పేట పంచా యతీల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బడుగుల సంక్షేమానికి చంద్రబాబు నాయు డు నేతృత్వంలోని జనసేన బిజెపి ఉమ్మడి ప్రణాళిక తయారు చేసిందని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలు భవిష్యత్తులో అన్ని వర్గాల వారికి ఆర్థిక స్థితి మెరుగుపడే విధం గా పథకాలు ఉంటాయని ఓటర్ లకు వివ రించారు. రైతులకు 20వేల రూపాయలు, మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం తోపాటు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం గా అందించడం ఉన్నామని స్పష్టం చేశారు. వైసీపీ ఆధ్వర్యంలో అన్ని వ్యవస్థలు చేయాల ని సమూల నాశనం అయ్యాయని వాటిని గాడిలో పెట్టేందుకు విజన్ ఉన్న చంద్రబాబు నాయుడు కే సాధ్య పడుతుందన్నారు. వైసిపి విధానాలపై విసిగి చెందిన సుమారు 60 కుటుంబాలకు చెందిన వారు వంజంగి ప్రచారం వద్ద టిడిపి తీర్థం పుచ్చు కున్నారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన వ్యక్తులకు రవికుమార్ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వా నించారు. మాజీ సర్పంచ్ ఎండ అప్పలనా యుడు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించా రు. ముందుగా ఇంటింటికి సాధ నంగా ఆహ్వానిస్తూ అభినం దించారు. పూలమాలల తో గౌరవించారు. తెలుగుదేశం పార్టీ విజయం సాధించే దిశగా కూటమి అభ్యర్థిని అభినం దించాలని కోరారు. జనసేన బిజెపి నాయ కులు పేడాడ రామ మోహన్ రావు, సువరపు నాయుడు, టిడిపి నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, నూకరాజు,సనపల డిల్లే శ్వ రరావు, సర్పంచులు చెల్లం నాయుడు, రమణ రావు, వండాన ఉదయ్ కుమార్, జీకే వలస రమణ, తమ్మినేని అప్పలనాయుడు, బొడ్డేపల్లి గౌరీపతి ఎంపీ టీసీ సభ్యులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్య ంలో పూలేకు ఘన నివాళులు



విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : మహాత్మ జ్యోతిరావు పూలే 117వ జయంతిని గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న పూలే విగ్రహం వద్ద ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం,బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముద్దాడ మధు యాదవ్, సంఘ నాయకులు పిన్నింటి సూర్యనారాయణ, మొదిలీ నాగభూషణరావు, గుంప అప్పలరాజు, మజ్జి అప్పారావు, చోడి ఆదినారాయణ, పాండ్రంకి వెంకటరమణ ,ఎలిగేటి విజయలక్ష్మి, గోలగాన్ రమేష్, కెల్ల శ్రీనివాసరావు, బూర వాసు, కిల్లంపల్లి ఆచారి తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

తగాదాలకు దూరంగా ఉండాలి

– పాతపట్నం సీఐ నల్లిసాయి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: జరగనున్న ఎన్నికలలో గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరూ తగాదాలకు దూరంగా ఉండాలని పాతపట్నం సర్కిల్ ఇనస్పెక్టర్ నల్లిసాయి అన్నారు. మండలంలో గల చీపురుపల్లి గ్రామంలో గురువారం ఎన్నికల నేపథ్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి ప్రజలకు అనేక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని, అలాగే ఎవరైనా తగాదాలకు పాల్పడితే అటువంటి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయబడ తాయన్నారు. ఈ సందర్భనలో సీఐ తోపాటు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ టీ. రాజేష్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులున్నారు.

ప్రేమ పేరుతో కీచకుల చేతుల్లో బలవుతున్న ఉద్దానం యువతులు

కీచకుడు చేతిలో మోసపోయిన వాణి....
మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న ఆర్మీ జవాన్ ప్రశాంత్

విశాలాంధ్ర-పలాస: ఆర్మీ జవాన్ అంటే ఉత్తమ క్రమశిక్షణ, నిబద్ధత కలిగి యుండి, స్త్రీలను గౌరవించి,సమాజాన్ని చైతన్య పరిచిన వారు సైనికులు, ఆర్మీ జవాన్ లు ,ఇందులో కొంతమంది కీచుకులు ఉండనే ఉంటారు. ఆ కోవకే చెందిన వారు గురుదాసుపురం గ్రామానికి చెందిన సౌర ప్రశాంత్ (నరేష్) ఆర్మీ జవాన్, అదే పంచాయితీకి చెందిన జీనగో లూరు గ్రామానికి చెందిన పిజీ చదివిన మద్దిల వాణిల మధ్య గత 2 సంవత్సరాల నుండి ప్రేమాయణం జరుగుతున్న సంగతి ఆయా గ్రామాలకు తెలిసినదే.. వీరివురు మధ్య మరింత లోతైన సంబందాలు గట్టి పడినాయి...శారీరకంగా, మానసికంగా అన్ని విధాలా బలైంది..ఫోన్ లో సరిగా స్పందించకపోయినపుడు, ప్రశాంత్ కేరక్టర్ పై శోధన చేసింది. తనలాగే నాకంటే ముందు ఒక ఇద్దరు, ముగ్గురు అమ్మాయిలను మోసగించి తప్పించుకున్న ప్రశాంత్ అని తెలిసిన నుండి కుంగిపోయి, కుమిలిపోయిన వాణి తన ప్రేమను నిలబెట్టుకోవడానికి అనేక ప్రయత్నాలు చేసింది. ఆమె ప్రయత్నం సఫలమైందని అనుకొని మళ్ళీ టచ్ లోకి వచ్చి మళ్ళీ సంబంధాలు పెట్టుకొని మళ్ళీ గైర్హాజరు కావడం తో పెద్దలను ఆశ్రయించింది. ఇరు గ్రామాల పెద్దలు అనేక మార్లు పిలిపించినా రాలేదు. చివరి ప్రయత్నంలో వచ్చిన పిదప, పెద్దలు సమక్షంలో దండలు మార్చిడి డిశెంబరు 2022 జరిగింది. సంక్రాంతి పోయేక సాంప్రదాయ బద్దంగా వివాహం చేసుకుంటామని చెప్పిన ప్రశాంత్, మరియు కుటుంబ సభ్యులు పెద్దలతో కట్నకానుకలు విషయంలో చర్చలు చేసారు. రెండు కుటుంబాలలో అంగీకారం కుదిరింది. ఈ తరుణం లో ప్రశాంత్ తల్లి , మరియు అక్క చెల్లెళ్లు ఒత్తిడి వలన మళ్ళీ పారిపోయాడు... అప్పుడు గత్యంతరం లేక పోలీసు స్టేషన్ లో కేసు పెట్టి, న్యాయపరంగా వాణి ప్రయత్నాలు మొదలు పెట్టి, ఆర్మీ యూనిట్ వరకు విషయం తీసుకుపోయింది... అప్పుడు ఆర్మీ కమాండెంట్ విషయాన్ని తేల్చుకు రమ్మని తిరిగి పంపించాడు, వాణీని ఏదో విధంగా వదిలించుకోవాలని తన కులానికి చెందిన వేరే అమ్మాయిని పెళ్ళి చేసుకున్నానని తప్పుడు సమాచారంతో యూనిట్ కు వెళితే తిరిగి పంపించారు... అనేక ప్రయత్నాలు పంచాయతీ సర్పంచ్ కుత్తుం లక్ష్మణరావు చేస్తే , తాను తిరిగివచ్చాడు.. అప్పటికే వాణి తన నిర్ణయంలో మార్పులేదని చచ్చిన ప్రశాంత్ తోనే, బ్రతికినా ప్రశాంత్ తోనే అనీ నిర్ణయించుకుంది. ఆనాటి నుండే వాణి తన భర్త అయిన ప్రశాంత్ ఇంట్లో నే నివాసం ఉంటుంది. అక్కడ నుండే సమావేశాలకు వస్తూ,పోతూ ఉండేది. ఈ నెల 8న జరిగిన సమావేశంలో అనేక గ్రామాలు నుండి వచ్చిన పెద్దలు ప్రశాంత్, వాణి ల విషయం చర్చించడం జరిగింది. అయినా బలంగా తనపైన ఆశలు పెట్టుకున్న వాణి తనే నా భర్త అని చెప్పింది. ఎప్పటిలాగే తన అత్త వారింటికి వెళ్ళింది.. కొంతమంది పెద్దలు సలహాలతో ఆ రాత్రి అనేక హింసలకు గురిచేశారు..తను ఉన్న ఇంటికి కరెంటు తీసారు. రాళ్ళు విసిరారు. భయభ్రాంతులతో ఆ రాత్రి వాణి గడిపింది..ఈ నెల 9న తనను చంపేందుకు ఇనుప రాడ్ తో దాడిచేసి, కాలు పూర్తిగా నలిమేసి, నోటి నుండి రక్తం వచ్చినట్లుగా కొట్టడంతో వాణి ఆసుపత్రి పాలైంది. ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నా వాణికి రక్షణ కల్పించాలని చంపేందుకు ప్రయత్నం చేసిన ప్రశాంత్ కుటుంబ సభ్యులు పై కేసు నమోదు చేయాలని ఉద్దానం వాసులు కోరుతున్నారు. పోలీసు అధికారులు సహకారం చేయాలనీ,న్యాయం కోసం పోరాటం చేస్తున్న వాణికి అండగా ఉద్దాన ప్రాంత ప్రజలు,మహిళలు, మహిళా సంఘాలు, ప్రజాస్వామిక వాదులు, యువజనలు అండగా నిలవాలని, తన కూతురు లాగా,ఇంకోక ఆడ బిడ్డ బలి కాకూడదని, వాణి తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుతం పలాస ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న వాణి తలకు, మెడ చుట్టూ బలమైన గాయాలు కావడంతో బోజనం చేయలేని పరిస్థితి, కాలు కదిలించలేని పరిస్థితిలో ఉన్నారు. పోలీసులు స్పందించి, హత్య కేసులో కేసు నమోదు చేయాలని, ప్రశాంత్ కి తన కుటుంబ సభ్యులకు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చికిత్స పొందుతున్న వాణి ని గురువారం వామపక్ష నాయకులు చాపర వేణుగోపాల్, మద్దిల రామారావు,తామాడ సన్యాసిరావు,యన్ గణపతి, పత్తిరి దానేసు,దాసరి శ్రీరాములు,తెప్పల.డిల్లీరావు,పోలారావు,మురిపింటి గంగయ్య , బొడ్డు సుదాకర్ లు పరామర్శించారు.

హెూమ్ ఓటింగ్‌పై ఆర్.వో అవగాహన

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం క్లస్టర్ అధికారులకు హెూమ్ ఓటింగ్‌పై నియోజకవర్గ ఎన్నికల అధికారి, రామ్మోహన్‌రావు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 3వేల మంది హెూమ్ ఓటర్లున్నారని, వీరు బ్యాలట్ పత్రాలు ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలా నింపాలో క్లస్టర్ అధికారులకు తెలియచెప్పారు. ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా క్లస్టర్ అధికారులు వ్యవహరించకుండా హెూమ్ ఓటింగ్‌పై వృద్ధులకు, రోగులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, కనకరావు, ఎన్నికల డి.టి, శరత్, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

ఫోటో నెం-3(ఎన్ఎస్పీటి) క్లస్టర్ అధికారులతో మాట్లాడుతున్న ఆర్.వో, రామ్మోహన్‌రావు

మండాపోలం కాలనీలో టిడిపి సూపర్ సిక్స్

విశాలాంధ్ర-టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ మండాపోలం కాలనీ లో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహించారు టెక్కలి ఎన్డీఏ కూటమి టెక్కలి మండల నాయకులు, కార్యకర్తలు, రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు మండలంలో గల టెక్కలి మేజర్ పంచాయతీ మండాపోలం కాలనీ లో గల ప్రతీ కుటుంబాన్ని కలిసి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి అందరూ ఆశీర్వదించాలని మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని టెక్కలి మండల నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి రావు,హనుమంతు రామకృష్ణ, కోళ్ల లవకుమార్, మట్ట సుందరమ్మా పురుషోత్తం, మామిడి రాము, శిస్టు శ్రీధర్, కోళ్ల వసంత్, కోళ్ల కామేష్, వనజంగి వేణుగోపాల్, బుడ్డ గురవయ్య, కూరాకుల యాదవ్, టెక్కలి మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావు పూలే జయెంతి

విశాలాంధ్ర-కొత్తూరు.. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ని ఘనంగా నిర్వహించారు దళిత సంఘాలు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో. పూలే చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళులు అర్పిం చారు ఈ కార్యక్రమంలో గున్నయ్య మాస్టర్, టి.తిరుపతిరావు త్రినాదమ్మ వెంకట రావు, తదితరలున్నారు. కాగా స్థానిక బీజేపీ కార్యాలయంలో పూలే జయెంతి కార్యక్రమంలో బిజెపి నాయకులు ఛోడవరపు నరసింహ మూర్తి, వలారౌతు ప్రసాద్ రావు, బూరాడ భాస్కరరావు ,వేణుగోపాల్ తదితరులు పాల్గొని పూలే చిత్ర పటానికి పూ మాలలువేసి నివాళులు అర్పంచారు .

సంక్షేమ, అభివృద్ధి పాలనకు ఓటు వేయండి

జలుమూరు మండలంలో ముమ్మరంగా వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-జలుమూరు: ఐదేళ్లలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమం.. అభివృద్ధి పాలనకు ఓటు వేయాలని లిరాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు, సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియలి లు పిలుపునిచ్చారు. గురువారం ఉదయం జలుమూరు మండలం జోనంకి, దరివాడ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో... రాష్ట్రం విడిచి పారిపోయిన చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు.. మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పదవీ దాహంతో... ఇప్పుడు ప్రజలు గుర్తుకు వచ్చి... అబద్ధపు మాటలు చెప్పి అధికారం రాబట్టుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని... వీరి మాటలు ప్రజలు ఎవరు నమ్మే పరిస్థితులో లేరని వీరన్నారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి మేలు చేసిన జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటా ప్రచారం చేపట్టినప్పుడు ప్రజల నుంచి విశేష స్పందన కనిపించింది. అడుగడుగునా కుంకుమ తిలకాలు అద్ది.. పూలదండలు... కర్పూర హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, పిఎ సిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు పాగోటి రాజవ్వలనాయుడు ఏఎంసీ చైర్మన్ పెరుమళ్ళ తవిటి నాయుడు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు పైడి విటల్ రావు, జె సి ఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ , దాము మన్మథరావు వెలమల అసిరినాయుడుతోపాటు స్థానిక సర్పంచ్, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి గురువిల్లి రమణి, ఎంపీటీసీ పొన్నాన విజయ్ కుమార్, సర్పంచులు ఎంపీటీసీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి పరులకు ఓటు వేయవద్దు

విశాలాంధ్ర,పలాస: పలాస నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే సీదరి అప్పలరాజు నుంచి వైసీపీ దిగువ స్థాయి నాయకులు వరకు దోచుకుంటున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆరోపించారు. పలాస మండలం పెదంచల, గోదావరిపురం, వీర రామచంద్ర పురం గ్రామాల్లో గురువారం గౌతు శిరీష ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గం సర్వనాశనమైందని అన్నారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్ పూర్తి చేస్తామని చెప్పి తట్టెడు మట్టి వేయలేదన్నారు. రైల్వే వంతెన పూర్తి చేసి ఓట్లకు వెళ్తామని మంత్రి సీదిరి చెప్పి ఇప్పటి వరకు ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో తారు రోడ్లు వేయలేక పోయారన్నారు. అనంతరం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పి విఠల్ రావు, తలగాన నరసింహా మూర్తి, సంతోష్ కుమార్ నాయుడు, శ్రీహర్షా, దుర్గారావు, పిరికట్ల ధనంజయ, పాపారావు, గుమ్మడి నారాయణ, చక్రదర్, అట్టాడ వాసు, మరఖండేయలే, నర్సింహులు, సాయిరాం, నీలాచలం, విష్ణుమూర్తి, తిరుపతి, జగన్, కాళి దాస్, సునీల్, వంకల కూర్మ రావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో ఉపాధి పనులలో ప్రచారం



విశాలాంధ్ర-రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గం, రణస్థలం మండలంలో అర్జునవలస, కమ్మసిగడం, యాగాటి పాలెం, పున్నాణపాలెం, నడుకుదిటిపాలెం, గ్రామాలలో ఉపాధిహామీ పనులలో ప్రచారం నిర్వహించిన, ఎచ్చెర్ల నియోజకం వర్గం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి, కరిమజ్జి మల్లేశ్వరరావు, అతని వెంట పార్టీ నాయకులు, లావేటి ఆశిరప్పుడు, అబోతుల వెంకటనాయుడు, కొత్తకోట జోగినాయుడు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

- జడ్పీ చైర్పర్సన్, నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయసాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి: రాష్ట్రంలో సంక్షేమ పాలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమవుతుందని జడ్పీ చైర్పర్సన్, నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయసాయిరాజ్ తెలిపారు. ఈ మేరకు గురువారం మేజర్ పంచాయతీ కవిటి టౌన్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ఈ ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు తాను చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించి వైయస్సార్సీపి కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయసాయిరాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి దళారీ వ్యవస్థ మాయమైందన్నారు. ప్రభుత్వ పథకాలను నేరుగా అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు ద్వారా,వాలంటీర్ల వ్యవస్థ ప్రారంభించిన నాటి నుండి పాలనలో పూర్తిస్థాయి పారదర్శకత ఏర్పడిందన్నారు.ప్రతి గ్రామంలో ఉన్న గ్రామ వాలంటీర్లు, ప్రభుత్వ లక్ష్యాలను ఉద్దేశాలను ప్రజలకు వివరిస్తూ,అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తూ,ప్రభుత్వ పథకాలను నేరుగా చేరవేస్తున్నారన్నారు. దీనివలన ప్రతి ఇంట ప్రభుత్వ లబ్ధిని పొందుతున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా అందలం ఎక్కించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలన్నారు.ఇదే సమయంలో ప్రతి కార్యకర్త ఒక ముఖ్య నాయకుడిగా మారి, ప్రభుత్వ పథకాలను జగనన్న ఆశయాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధిని క్షుణ్ణంగా వివరించి ఓటు అడగాలన్నారు. ఇదే ప్రభుత్వం మరల వస్తే, విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, అభివృద్ధి ఇలా ప్రతి రంగంలోనూ ప్రజలు కోరుకునే,ఆశించే ఫలితాలు లభిస్తాయని విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. ఈ ఎన్నికల్లో గ్రామంలోనూ పార్టీ నేతలు ఐక్యమత్యంతో వైసిపి గెలుపుకు కృషి చేయాలన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనలో మీకు మేలు జరిగి ఉంటే వైయస్సార్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న విజయ కు పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్ కు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్,ఇచ్ఛాపురం మండల పిఎసిఎస్ అధ్యక్షలు నర్తు నరేంద్ర యాదవ్,కవిటి మేజర్ పంచాయతీ సర్పంచ్ పూడి లక్ష్మన్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, ఏఎంసి చైర్మన్ యన్ బాబురావు, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, ఎంపీటీసీ 1, 2, 3 సభ్యులు పూడి నీలచలం, అలిగి హేమలత ధర్మారావు, మానెక శంకర్ ప్రధాన్, జగతి, బిజి పుట్టుగ, బెజ్జిపుట్టుగ, బోరివంక సర్పంచులు పూడి వరప్రసాద్,బద్రి ప్రకాష్, ఎస్సీ నారాయణస్వామి, శ్రీరామ్ ప్రసాద్, భార్ల నాగభూషణం, వైయస్ రమణ, పీఎం తిలక్, పులకల శ్రీరాములు, ఎన్ని అశోక్, పిన్నింటి జయరాం, సంతోష్ బెహరా, పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులకు ఓటరే దేవుడు..!

- ప్రారంభం కానీ కాంగ్రెస్ ప్రచారం

విశాలాంధ్ర-ఆమదాలవలస: సార్వత్రిక ఎన్నికలు సమరం సమీపించడంతో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఓటరు బాట పట్టారు. నోటిఫికేషన్ సమయం సమీపిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మాత్రం ఇంకా ప్రచార రంగంలోకి దిగలేదు. ఎంతో చరిత్ర కలిగిన బొడ్డేపల్లి కుటుంబాన్ని కాదని యువ తకు అవకాశం కల్పిస్తున్నామనే నేపథ్యంలో సనపల అన్నాజీ రావుకు పది రోజుల క్రితమే అధిష్టానం అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. శ్రేణులను సమాయత్తం చేసుకోవడం అందు కు ముహూర్తం సక్రమంగా లేకపోవడంతో ప్రచారంలో వెనుక బడినట్లు తెలుస్తుంది. ఐ దేళ్లు హాయిగా అధికారం అనుభవించే ఎమ్మె ల్యేతో పాటు బరిలో నిలవ నున్న ఇతర అభ్యర్థులు కూడా మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రచారం జోరు పెంచారు. గడిచిన వారం రోజుల్లో ప్రచారం తీరు మారిం ది. వైఎస్ఆర్సిపి తరఫున తమ్మినేని సీతా రాం, ఉమ్మడి అభ్యర్థిగా టిడిపికి చెందిన కూన రవికుమార్ మధ్యలో ప్రధాన పోటీ ఆముదాలవలస లో నెలకొని ఉండగా ఇద్దరి బావమరుదుల రాజకీయ గ్రామాలను ప్రజల ముంగిటకు తీసుకువెళుతూ స్వతంత్ర అభ్య ర్థులు సువ్వారి గాంధీ, సనపల సురేష్ లు తామేమీ తక్కువ కాదన్నట్లు ప్రచారంలో దూసుకుపోతున్నారు. రాష్ట్రంలోనే ఆముదా లవలస నియోజకవర్గానికి ప్రత్యేకత ఉంది. ఎందుకంటే దేశంలోనే సీనియర్ పార్లమెంటే రియన్ గా ఉండే దివంగత బొడ్డేపల్లి రాజగో పాల్ రావు ఈ నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కావడం. అదే సమయంలో ఇక్కడ కిల్లి, బొడ్డేపల్లి, తమ్మినేని, పైడి, కూన కుటుంబాల మధ్య ఎప్పుడూ పోటీ ఉండేది ఇతర కుటుం బాలకు ఎక్కడ ప్రాతినిధ్యం దక్కలేదు. రాను న్న ఎన్నికల్లో కూడా ప్రధాన పార్టీల అభ్యర్థు లైన తమ్మినేని సీతారాం, కూన రవికుమార్ మధ్య ప్రధాన పోటీ నెలకొంది. అయినా వైయస్సార్ టికెట్ ఆశించి బంగపడ్డ గాంధీ తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. దీంతో గడిచిన వారం రోజుల వ్యవధిలో తమ్మినేని కూన ప్రణాళిక బద్ధంగా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఓవైపు గ్రామీణ ప్రాంతాల ను చుట్టుముడుతూనే మరోవైపు పట్టణంలో కూడా ప్రచారం సాగిస్తున్నారు. తమ అను చరుగనంతో తెల్లవారింది మొదలు రాత్రి అయ్యే వరకు ప్రచారం చేస్తూ ఓటరు దేవు డిని ప్రసన్నం చేసుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. వీరి దారి ఇలా ఉంటే కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో నెలలో ఉన్న సనపల అన్నా జీ రావు ఇంకా ప్రచారం మొదలు పెట్టలేదు. ఆది నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న అన్నాజీ రావు కొర్లకోట గ్రామానికి చెందినవారు. పార్టీలోనే కార్యకర్త స్థాయి నుంచి ఎదిగి నేడు ఎమ్మెల్యే టిక్కెట్ దక్కించుకున్నారు. వాస్తవానికి ఆముదా లవలసలో కాంగ్రెస్ పార్టీ అంటే బొడ్డేపల్లి కుటుంబం వారే. కానీ ఈసారి అన్నాజీ రావు కి టికెట్ రావడంతో ఆయన తరుపున దివంగత ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాల్ రావు కోడలు మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి ఆయన తరుపున ప్రచార బాధ్యతలు చేప ట్టాల్సి ఉంది. కానీ నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని మొదలుపెట్టలేదు. ఏది ఏమైనా మండుటెండలో ఓటర్ దేవుడును ప్రసన్నం చేసుకునేందుకు ఎవరి వంతు వారు ప్రయ త్నిస్తున్నారు. మరోవైపు పట్టణంలో ఉన్న పలు కుల సంఘాలు, వృత్తి సంఘాలు వారితో వైసిపి, టిడిపి నాయకులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. వచ్చే ఎన్నికలలో తమకు మద్దతుగా నిలవాలని ప్రాధేయ పడుతున్నారు. స్వతంత్ర అభ్య ర్థులు కూడా డ్వాక్రా సంఘాల మహిళలను పిలిపించుకొని మంతనాలు చేస్తున్నట్లు తెలిసింది. గెలిస్తే మీ కుల, వృత్తి సంఘాలకు తమ వంతు సాయం చేస్తామని, ప్రభుత్వ పరంగా న్యాయం చేస్తామని హామీలు గుప్పి స్తున్నారు. మొత్తంగా పార్టీల అభ్యర్థులకు ఓటరు ఓ దేవుడిలా కనిపిస్తున్నాడు. ఎవరి ప్రచారానికి, హామీలకు ఓటరు దేవుడు కరు ణిస్తాడో వేచి చూడాల్సి ఉంది.

అభివృద్ధి చూసి గెలిపించండి

విశాలాంధ్ర-పలాస : తాను ఎమ్మెల్యే, మంత్రిగా పని చేసిన సమయంలో పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని, మరోమారు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని రాష్ట్ర మత్స్య, పశుసంవర్థక శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో 9, 10,11,12 వార్డుల్లో గురువారం ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గ రైల్వే వంతెన పూర్తి చేయకుండా గత పాలకులు ఎన్నో ఏళ్లుగా విడిచి పెడితే తాను ఎమ్మెల్యే, మంత్రిగా ఉన్న సమయంలో రైల్వే వంతెన నిర్వాసితులకు న్యాయం చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రైల్వే వంతెన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని, అలాగే కె.టి రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశామన్నారు. అసమర్థులకు అధికారం కట్టి బెడితే పలాస నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోదన్నారు. తనకు ఎమ్మెల్యే, ఎం.పి పేరాడ తిలక్‌లను ఫ్యాన్‌గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో హనుమంతు వెంకటరావు, డబ్బీరు భవానీశంకర్, కౌన్సిలర్లు గుజ్జు జోగారావు, దుర్గాశంకర్ పండా, పోతనపల్లి ఉమాకుమారి, శార్వాణి గీత, వైస్‌చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బొర క్రిష్ణారావు, మాజీ కౌన్సిలర్లు రోణంకి శాంతికుమారి, రొక్కెం హైమావతి, పోతనపల్లి హరి, బొర చంద్రకళ, సనపల సింహాచలంలు పాల్గొన్నారు.

వికలాంగులు, వృద్దులకు ఇంటి వద్దకే ఓటు

ఆర్డీవో భరత్‌నాయిక్

విశాలాంధ్ర-పలాస: 40శాతం అంగవైకల్యం కలిగిన వికలాంగులు, 85 ఏళ్లు నిండిన వృద్దులు తమ ఓటు హక్కును ఇంటి వద్దనే వినియోగించుకునే అవకాశముందని పలాస ఆర్డీవో భరత్‌నాయిక్ చెప్పారు. గురువారం పలాసలో ప్రైవేటు కళ్యాణ మండపంలో ఎన్నికల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్దులు, వికలాంగులు తమ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లలేని వారికి నేరుగా ఎన్నికల అధికారులు వాళ్ల ఇళ్ల వద్దకు వెళ్లి ఓటు హక్కును వినియోగించే అవకాశం కల్పిస్తున్నామని చెప్పారు. ఏప్రిల్ 15,16,17 తేదీల్లో ఎన్నికల అధికారులు గ్రామాల్లో పర్యటించి 85 ఏళ్లు నిండిన వృద్దులు, వికలాంగులను గుర్తించి వాళ్ల వద్ద 12 డి.ఫాం తీసుకోవాలన్నారు. 85 ఏళ్లు నిండినట్లు, 40శాతం అంగవైకల్యం కలిగినట్లు వారి నుంచి ధృవీకరణ పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించినా కఠినంగా చర్యలుంటయని హెచ్చరించారు. సమావేశంలో తహశీల్దార్ ఎస్.వి.వి.ఎస్.నాయుడు, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారం

విశాలాంధ్ర-మందస: మండలంలో సొండిపూడి, బాలాజీపురం, సిరిపురం గ్రామాల్లో ఇంటింటికి టీడీపీ పార్టీ ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీకి సంబంధించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో దాసరి తాతారావు, మామిడి తాతారావు, కుప్పిలి వెంకటరావు, లబ్బ రుద్రయ్య, రట్టి లింగరాజు, సిర్ల కృష్ణారావు, దేబాసిస్ పండా, బేసి ఈశ్వరరావు, పోలేటి ప్రభాకర్, బచ్చల కేశవరావు, తెంబురు కృష్ణారావు, జగదీష్ పాణిగ్రాహిలు పాల్గొన్నారు.

కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని కాశీబుగ్గ జామియా మసీదు అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా అన్నారు. గురువారం రంజాన్ పండుగ నేపథ్యంలో కాశీబుగ్గ జామియా మసీదులో ముస్లిం సోదరులు ఒకరికొకరు ఈద్ మబారక్ చెప్పుకొని అల్లాకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సామరస్యానికి సుహృద్భావానికి, సర్వమానవ సమనత్వానికి, కరుణక దాతృత్వానికి ప్రతీకను అన్నారు. కార్యక్రమంలో భషీర్, హీమామ్, ముక్తార్ అలామ్, రాజేష్, జిలాని, గౌస్ గఫూర్, సలీమ్యాన్‌లు పాల్గొన్నారు.

పైల ఉద్యమ స్ఫూర్తి వెలకట్ట లేనిది

విశాలాంధ్ర-పలాస: సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యులు దివంగత నేత పైల వాసుదేవరావు ఉద్యమ స్ఫూర్తి వెలకట్టలేనిదని సిపిఐ ఎం.ఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గొరకల బాలక్రిష్ణ అన్నారు. గురువారం మండలం బొడ్డపాడులో పైల వాసుదేవరావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైల జీవితమే విప్లవ పోరాటమని, 58 ఏళ్లు రాజకీయ జీవితంలో 48 ఏళ్లు కాలం విప్లవ ఉద్యమంలోనే గడుపుతూ అందులో 42 ఏళ్లు అజ్ఞాత జీవితాన్ని అనుభవించారని గుర్తు చేశారు. భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ విముక్తి కోసం సుదీర్ఘ కాలం పాటు ఎర్రజెండా వెలుగులో అనేక పోరాటాలను చేపట్టి 42 ఏళ్లు పాటు అజ్ఞాతంలోనే పోరాట జీవితాన్ని గడిపిన ఉద్యమం నాయకుడిని కొనియాడారు. కార్యక్రమంలో ప్రగతి శీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, కె.హేమవతి, పుణ్యవతి, గీత, రాపాక మాధవరావు, గర్తం కామేశ్వరరావు, బర్ల గోపి, పోతనపల్లి మల్లేశ్వరరావు, రొయ్య సింహాద్రి, భాస్కరరావు, జెడ్డే అప్పయ్యలు పాల్గొన్నారు.

మాకువరం సర్పంచ్ గార మృతి

విశాలాంధ్ర-కొత్తూరు...మండలం మాకువరం గ్రామ సర్పంచ్ గార భాస్కరరావు గురువారం మృతి చెందారు వారం రోజుల క్రితం. అనారోగ్యం తో శ్రీకాకుళం లో ఒక ప్రైవేట్ హాస్పటల్ లో చేరారు చికిత్స పొందుతూ మృతి చెందారు ఆయనకు భార్య ,ఇద్దరు కుమారులు.,ఇద్దరు.కుమార్తె లున్నారు.